
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక




ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శుక్రవారం 20-02-2026 సంపుటి :02 సంచిక : 132 పేజీలు :04 వెల : 3.00




## సమస్క - సారలమ్మల వీరగాథను

# ఆసక్తిగా విన్న రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:
దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ మంత్రులతో కాంగ్రెస్ అగ్రనేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క--సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క --సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు.పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ

## జాతిపిత ప్రజల్లోకి ఎందుకు రావట్లేదు




### కేసీఆర్‌పై కడియం శ్రీహరి సెటైర్లు

మాజీ సీఎం కేసీఆర్‌పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు అధికారం కోల్పోవడంతో సహనం కోల్పోయిఅధికారమే తమ జన్మ హక్కు అన్నట్లు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలపై ప్రజలు విసిగిపోయి.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో పేరు

## బ్రిటన్ రాజు చార్లెస్ సోదరుడి అరెస్ట్

కొన్ని నెలల క్రితం అమెరికాకు చెందిన ఓ బాధితురాలు.. మాజీ ప్రిన్స్ ఆండ్రూపై సంచలన ఆరోపణలు చేసింది. తనకు 17 ఏళ్ల వయసు ఉన్నపుడు ఆండ్రూ మూడు సార్లు లైంగికదాడి చేశారని అరోపించింది.ఎప్‌స్టీన్స్ ఫైల్స్ ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచ ప్రముఖుల పేర్లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆ ఫైళ్లలో బ్రిటన్ రాజు చార్లెస్ సోదరుడు, మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్ విండర్స్ పేరు కూడా ఉంది. ఈ విషయం యూకేలో రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఆండ్రూ మౌంట్‌బాటెన్ విండర్స్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ గురించి పోలీసులు ఓ ప్రకటన చేశారు.అయితే, ఆండ్రూ పేరును బయటకు చెప్పలేదు. పదవీ దుర్వినియోగం ఆరోపణల కింద ఓ వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నామని పేర్కొన్నారు. కాగా, కొన్ని నెలల క్రితం అమెరికాకు చెందిన ఓ బాధితురాలు ఆండ్రూపై సంచలన ఆరోపణలు చేసింది. తనకు 17 ఏళ్ల వయసు ఉన్నపుడు ఆండ్రూ మూడు సార్లు లైంగికదాడి చేశారని అంది. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆండ్రూ రాయల్ టైటిల్‌ను వదులుకున్నారు. అంతేకాదు.. అన్ని రాజ బిరుదులు, గౌరవాలు, అధికారాలను సైతం కోల్పోయారు.






## మళ్లీ అధికారంలోకి వస్తాం

### మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ

# కాంగ్రెస్ నేతల భేటీ

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ సీఎం, మంత్రులు ఇవాళ (గురువారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గే చర్చించారు. రెండేళ్ల ప్రభుత్వ పనితీరుపై రెండు గంటల పాటు ఖర్గే సమీక్ష జరిపారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ | డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
శుక్రవారం
20.02.2026


# రజక పడేరేషన్ ఏర్పాటు చేయాలి




బీఆర్ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పాలడుగుల ఆంజనేయులు
తెలంగాణ జీవగడ్డ, ఖాజీపేట

హన్మకొండ జిల్లా ఖాజీపేట లో గురువారం రోజున తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అద్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వరంగల్ భద్రకాళీ ఆలయ డైరెక్టర్ పాలడుగుల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వున్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రజక పడేరేషన్ ఏర్పాటు చేయాలని( జిఓ నెశీ 343,) అమలు పరుస్తూ విధ్య,ఉద్యోగం, ఉపాధి, రంగాలలో రజకుల కు అవకాశం ఇవ్వాలని, రజక ధోబీ ఘాట్ ల స్థలాలు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని అన్నారు.ప్రభుతాలు మారిన రజకుల తల రాతలు మారడం లేదని ఆవేదన వక్తం చేశారు, అంతేకాకుండా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపించాలని కోరారు,ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహాలు దోబీ ఘాట్ ల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలిపారు, ఈ సమావేశం లో జలిగాపు దుర్గయ్య, పాలడుగుల హరికిషన్, అల్లునూరి విజయ్ కుమార్, పాలడుగుల అనిల్, కానరాజ్ సమ్మయ్య , రజక సంఘం సభ్యులు రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.


# ఫ్రీ బస్ కోసం మరో రూ.75 కోట్లు వృధా ఖర్చు




**ఒక్కో స్మార్ట్ ఖరీదు రూ.1500**

రూ.75 కోట్లు ఖర్చు చేసి 5 లక్షల మందికి మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు ఇవ్వనున్న తెలంగాణ ప్రభుత్వంతెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు పథకం కోసం మహిళలందరికీ ప్రత్యేకంగా స్మార్ట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వంజూన్ 2వ తేదీ నుండి ప్రతీ జిల్లాలో ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని స్మార్ట్ కార్డులు జారీ చేయాలని నిర్ణయంపైలట్ ప్రాజెక్టులో దాదాపు 5 లక్షల మహిళలకు స్మార్ట్ కార్డులు దక్కనున్నట్లు,దానికి రూ.75 కోట్లు ఖర్చు అవుతాయని,ఆ ఖర్చు అంత ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేసిన ఆర్టీసీ యాజమాన్యం5 లక్షల కార్డులకు రూ.75 కోట్లు అంటే ఒక్కో కార్డు దాదాపు రూ.1500 ఖర్చు అవుతుందా అని విమర్శిస్తున్న విశ్లేషకులు

# జాతిపిత ప్రజల్లోకి ఎందుకు రావట్లేదు



మాజీ సీఎం కేసీఆర్‌పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు అధికారం కోల్పోవడంతో సహనం కోల్పోయి అధికారమే తమ జన్మ హక్కు అన్నట్లు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు.

జనగామ, ఫిబ్రవరి 19 : మాజీ సీఎం కేసీఆర్‌పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు అధికారం కోల్పోవడంతో సహనం కోల్పోయి.. అధికారమే తమ జన్మ హక్కు అన్నట్లు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలపై ప్రజలు విసిగిపోయి.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తిరస్కరించారని అన్నారు.భారతదేశానికి జాతిపిత మహాత్మా గాంధీ ఒక్కరేనని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఇవాళ (గురువారం) జనగామలో కడియం శ్రీహరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కొత్తగా ఆయనెవరో జాతిపిత అని పేరు పెట్టుకుంటున్నారని.. అందుకు ఆయనకు ఏం అర్హత ఉందని ప్రశ్నించారు. వారికి వారే జాతిపిత అనుకుంటే సరిపోతుందా.. ప్రజలు దాన్ని అంగీకరించాలి కదా అని అన్నారు.

జాతిపిత ఎక్కడుంటున్నారు: కడియం శ్రీహరి

'జాతిపిత ఏడ చదువుకున్నారు.. జాతిపిత ఎక్కడుంటున్నారు.. జాతిపిత ప్రజల్లోకి ఎందుకు రావడం లేదు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి కదా. జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి. వేల కోట్ల అక్రమాలకు పాల్పడి, కూలిపోయే కాళేశ్వరం కట్టి.. మీరు చేసిన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకుంటే తెలంగాణను అవమానపరిచినట్టా..?, తెలంగాణ మీ అయ్యా సొత్తా..?, తెలంగాణ అమరుల త్యాగాలతో సకల జనుల పోరాటంతో ఆవిర్భవించింది. తెలంగాణ నీ అయ్యా జాగీరు కాదు. మీ అహంకారం, అహంభావం వల్లే ప్రజలు మిమ్మల్ని తిరస్కరిస్తున్నారు. ఇంకెన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకుంటారు. ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలి' అని కడియం శ్రీహరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ సీఎం, మంత్రులు ఇవాళ (గురువారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గే చర్చించారు. రెండేళ్ల ప్రభుత్వ పనితీరుపై రెండు గంటల పాటు ఖర్గే సమీక్ష జరిపారు.



ఢిల్లీ, ఫిబ్రవరి 19: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇవాళ (గురువారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గే చర్చించారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై రెండు గంటల పాటు ఖర్గే సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీల్లో.. మెజారిటీ అమలు చేశామన్నారు. తమ ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉందని చెప్పారు. హామీలన్నీ అమలు చేసి శభాష్ అనిపించుకుని, మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో రూ.8 లక్షల కోట్లు అప్పుపెట్టారని ఆరోపించారు. ఉన్న నిధుల్లో తమ ప్రభుత్వం పథకాలన్నింటినీ చాకచక్యంగా అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు.నామినేటెడ్ పదవుల భర్తీ..

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ మంత్రివర్గాన్ని కాంగ్రెస్ హై కమాండ్ అభినందించిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. 80 శాతం ప్రజలు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విధివిధానాలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారని వివరించారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థాయిలో ఉందని.. మిగతా పంటలను ప్రోత్సహించాలని ఖర్గే చెప్పారని అన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్తులో అనుసరించాల్సిన అంశాలపై ఖర్గే సూచనలు చేశారని తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంలో ఈ భేటీ జరిగిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర మంత్రుల అభిప్రాయాలను పెద్దలు విన్నారన్నారు. అన్ని అంశాలపై తమకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. మార్చి మొదటి వారంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.అన్ని హామీలను అమలు చేస్తాం.. మార్చి 15వ తేదీ కల్లా పార్టీ పదవులను భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. అన్ని గ్యారెంటీలను అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. రాజ్యసభ ఎన్నికలపై రెండు, మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డిని, తనని పిలిచి మాట్లాడతామని ఖర్గే అన్నారని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం చర్చకు వచ్చిందని, ఈ విషయంపై అధిష్టానం పెద్దలు త్వరలోనే ఆయన్ను పిలిచి మాట్లాడతామని అన్నారని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో 80శాతం మంది ప్రజలు కాంగ్రెస్‌ని ఆశీర్వదించారని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విధివిధానాలను రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారని తెలిపారు. రాజకీయంగా, ప్రభుత్వ పరంగా అన్ని అంశాలనూ రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.









# అతడి ఆలోచన మారాలి

## అభిషేక్ శర్మపై గావస్కర్ కీలక వ్యాఖ్యలు

భారత్ జట్టు విధ్వంసకర ఓపెనర్‌గా పేరొందిన అభిషేక్ శర్మపై టీమిండియా దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అతడి ఆలోచన విధానం మారి.. సింగిల్స్ తీయడానికి ప్రయత్నం చేయాలని సూచించాడు.అతడి ఆలోచన మారాలి.. అభిషేక్ శర్మపై గావస్కర్ కీలక వ్యాఖ్యలుటీమిండియా విధ్వంసకర ఓపెనర్‌గా పేరొందిన అభిషేక్ శర్మవైఫల్యాలు కొనసాగుతున్నాయి. టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ డకౌట్ అయి.. లీగ్ దశను అవమానకర రీతిలో ముగించాడు. గ్రూప్-ఎలో భాగంగా యూఎస్ఏ మ్యాచ్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగిన అభిషేక్ శర్మ . పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనూ డకౌట్ అయ్యాడు. తాజాగా నిన్న(బుధవారం) నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లోనూ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో అభిషేక్ శర్మపై టీమిండియా దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు.ఓ స్పోర్ట్స్ ఛానల్ కు సంబంధించిన షోలో గావస్కర్‌మాట్లాడుతూ.. 'అభిషేక్ శర్మ ముందుగా ఒత్తిడి నుంచి బయటపడాలి. విధ్వంసకర ప్లేయర్‌ను అనే తనకున్న ట్యాగ్‌ను మరచిపోయి స్వేచ్ఛగా ఆడినప్పుడే అనుకున్న ఫలితం రాబట్టగలడు. తొందరపడకుండా తెలివిగా షాట్లు ఆడాలి. అయితే అంచనాల భారం అతడిపై ఒత్తిడిని పెంచుతోంది అనుకుంటున్నాను. సిక్స్ హిట్టర్ అని పేరున్న అభిషేక్ ఆ ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నాడు. ప్రపంచంలోనే నంబర్ వన్ టీ20 బ్యాటర్ అతడు. ఆ ట్యాగ్ అతడిని ఒత్తిడిలోకి నెట్టేస్తుందేమో!. కారణం ఏదైనప్పటికీ అభిషేక్ కాస్త ఓపికగా ఉండాలి' అని తెలిపాడు.'మొదటి బంతి నుంచే బౌండరీ, సిక్సర్ బాదాలని అనుకోవడం సరికాదు. ముందు సింగిల్స్ తీస్తూ తెలివిగా ఆడాలి. ముఖ్యంగా తన కాళ్లను సరిగ్గా ఉపయోగించుకోవాలి. లేదంటే అతడి షాట్ సెలక్షన్‌ను ఎవరైనా ముందే పసిగట్టగలరు. 200కు పైగా స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేసే ప్లేయర్‌గానే తనను చూస్తారన్న ఆలోచన నుంచి అభిషేక్ బయటకు రావాలి. నీ సహజశైలిలో ఆడు.. అప్పుడు తప్పక భారీ స్కోరు సాధించగలవు" అని సునీల్ గావస్కర్ అభిషేక్ శర్మకు కీలక సూచనలు చేశాడు.






తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








## 'మిరాకిల్' సృష్టించడానికి రెడీ అవుతున్న

# హెబ్బా పటేల్!

ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న సినిమా 'మిరాకిల్'. ఈ సినిమా మూడో షెడ్యూల్‌లో హీరోయిన్ హెబ్బా పటేల్ పాల్గొనబోతోంది.గతంలో 'సత్యా గ్యాంగ్, ఫైటర్ శివ' చిత్రాలను రూపొందించిన దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'మిరాకిల్' . రమేశ్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చంద్రగౌడ్ దీన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించబోతోంది. ఫిబ్రవరి 24న హైదరాబాద్ పరిసరాల్లో ప్రారంభమయ్యే మూడో షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ పాల్గొంటారని మేకర్స్ తెలిపారు.రణధీర్ బీసు హీరోగా నటిస్తున్న 'మిరాకిల్' చిత్రం ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా గురించి నిర్మాతలు మాట్లాడుతూ, 'సినిమా సంతృప్తి కరంగా వస్తోంది. హెబ్బా పటేల్ గ్లామర్, హీరోపై చిత్రీకరించిన యాక్షన్ బ్లాక్స్, సీనియర్ నటుల నటన ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి' అని తెలిపారు.సీనియర్ నటులు శ్రీరామ్, సురేష్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయం అవుతున్నాడు. సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో జనార్దన్, యోగి కాత్రే, విజయ్ సూర్య, ఇంతియాజ్, సాయిబాబా, దిల్ రమేష్, ఝాన్సీ, సూర్యనారాయణ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

